

**బాహ్య సౌందర్యం కన్న ఆత్మ సౌందర్యం గొప్ప అని పెద్ద కబుర్లు చెప్పేవారు ఎవరూ అందహీనను రాల్ని పెళ్లాడరు. పోతే తమకు పెళ్లాడే అవసరం లేనప్పుడే, అలాటి నీతివాక్యాలు పరులకోసం వల్లిస్తుంటారు. ఆడపిల్లకు, గుణమేకాదు, రూపమూ ప్రధానమే. రూపసికాని పిల్లకు పెళ్లికాదా అంటే గంతకు తగ్గ బొంత దొరక్కపోతుందా !!**

---

పదేళ్ల జ్యోత్స్న వరుగు వరుగున వచ్చి "అమ్మా! పెళ్లివారొస్తున్నారే!" అంది ఆనందంతో హడావిడిగా.

ఆ మాట విన్న వసుంధర "రజనీ! వస్తున్నారట. వాళ్లు చూసేటప్పుడు ముణుచుకుపోకు. చదువుకున్న పిల్లకి మరీ అంత సిగ్గయితే ఎబ్బెట్టుగా ఉంటుంది" పెద్ద కూతురుని హెచ్చరించింది.

అద్దం ముందు కూర్చుని ముస్తాబవుతున్న కుంజ్కరాలు ఈ మాటలు విని ఒక్కసారి కంపించిపోయింది. ఆమె అదురుతున్నది బెదురుతున్నది కొత్తవల్లా, భయంవల్లా కాదు. ఇలా పెళ్లిచూపులకు సిద్ధమవడం ఇది ఇరవయ్యోసారి. ఆమె బెంబేలెత్తిపోతున్నది అద్దంలో కనబడ్డ తన నల్లని దేహచ్ఛాయ చూసి. కొట్టవచ్చినట్టు కనబడే ఆ కారునలుపే కారుమబ్బులా కమ్ముకొని జీవితంలోని వెన్నెల వెలుగులను తనకు దూరంచేస్తున్నది.

ఈ పెళ్లిచూపులు ప్రారంభమై రెండు సంవత్సరాలయింది. ఎవరో రావడం, చూసుకోవడం, పిల్ల నల్లగా ఉందని, వెళ్లిపోవడం మామూలైపోయింది. అయినా 'ఈ సారి నచ్చుతారేమో' అని ప్రతిసారి ఆశ చిగురుస్తూనే ఉంది. ఆశాపాశం అలాంటిది. ఏ కోశాన్ని లవలేశం ఉన్నా ఆశ చిగురుస్తూనే ఉంటుంది. చంపుకుందామన్నా చావనిది ఆశ. మానవుల మనుగడకు ప్రాణం ఆశ. మానవులు ఆశాజీవులు. ఆ ఆశమూలానే వచ్చిన వారు నచ్చక వెళ్లిపోతున్నా కొత్త వారిని తీసుకు వస్తున్నారు. ప్రయత్నం పునః పునః చేస్తూనే ఉన్నారు.

"జ్యోత్స్నా ఎంతమంది వస్తున్నారే?"

"అందరూ కనబడలేదమ్మా. వీధి చివర చిన్నన్నయ్య, పెద్దన్నయ్య కనబడ్డారు, నీకు చెబుదామని పరుగు పరుగున ఇంట్లోకి వచ్చేశాను" అంది.

ఆమె మాటలు పూర్తి కాకముందే పరీక్ష పోయిన విద్యార్థుల్లా, మబ్బుపట్టిన సూర్య చంద్రుల్లా, కళా విహీనమైన ముఖాలతో దిగులుగా ఇంట్లోకి వచ్చిన కొడుకుల్ని చూసిన ఆ అమృతమూర్తికి ఆశ సన్నగిల్లిపోయింది. అయినా "ఏరా! వాళ్లేరీ?" అని అడిగింది.

"వాళ్లు రాలేదమ్మా" చిన్న కొడుకు చంద్రం సన్నగా గొణిగాడు.

"వాళ్లేకాదు! ఇహ ఎవ్వరూ రారమ్మా! మన రజని నల్లగా ఉందని దేశమంతా తెలిసిపోయింది. దానికి పెళ్లయ్యే యోగమున్నట్టు కనబడలేదమ్మా!" పెద్ద

---

**జోశ్యభట్ల గున్నేశ్వరరావు**

# ప్రపంచం పోకడ

## ఆదర్శమూర్తి

"నా భార్యకు నెలలు నిండాయి. ఆమెకి సాయంచేయడానికి, సాయంగా ఉండడానికి గ్రామంనుండి ఎవరూ రాలేదు. వస్తారన్న ఆశ కూడా లేదు. నా పరిస్థితి యజమానికి చెప్పాను. ఆయన దయతలచి తన బంగ్లాలో ఒక గదిని నా భార్యకు కేటాయించారు. బాబుగారి ఇంట్లో నౌకర్లు చాకర్లు ఉన్నారు. వారంతా నా భార్య మంచిచెడ్డలు విచారించేవారు. ఆ సమయంలో ఆ దిక్కు అవసరంకదా! ఆమె ఒక మగబిడ్డను ప్రసవించింది. కానీ ఆ మరునాడే నా యజమాని ఆ బంగ్లా ఖాళీచేయవలసి వచ్చింది. ఆయనకు ప్రభుత్వం యిచ్చిన ఆ బంగ్లాను వదలి మరొక ఇంటికి మారవలసి వచ్చింది. కాని ఆ కొత్త ఇల్లు చిన్నది. అందులో నాకు, నా భార్యకు ఒక గది ఇవ్వడం సాధ్యంకాదు. పురిటి మనిషిని, ప్రసవించిన రెండవ రోజునే కదిలించడం ఎలా! ఆ సందిగ్ధంలో ఉండగా, మాకోసం బాబుగారు మరొక నెల రోజులు ఆ బంగ్లాలోనే ఉండడానికి నిర్ణయించుకున్నారు. అది కేవలం నా భార్య సౌకర్యం కొరకని నాకు తెలుసు.

ఈ మాటలు చెప్పింది రామనాధ్. ఈ సంఘటన లాల్‌బహదూర్ శాస్త్రి హయాంలో, వారి బంగళాలో జరిగింది. ఆయన రైల్వే మంత్రిగా ఉండి మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు ఆ రోజే, బంగ్లా ఖాళీచేయాలను కున్నారు. కాని ఒక సేవకుని భార్య ప్రసవంకోసం అసౌకర్యం సహించడంకోసం, నెల రోజులు ఇల్లు మారడాన్ని వాయిదా వేసుకున్నారు. ఇటీవల విడుదలైన లాల్‌బహదూర్ శాస్త్రి జీవిత చరిత్రలో ఈ సంఘటన వెలుగు చూచింది.

## చిరు న్యాయస్థానాలు

కొన్ని సంవత్సరాలుగా మన దేశంలో న్యాయస్థానాలలో పని ఎక్కువగా స్తంభించి పోతున్నది. తీర్పులు యిచ్చే వివాదాల కన్న, తీర్పుకై నిలిచిపోయే తగవుల సంఖ్య ఎక్కువై పోతున్నది. న్యాయస్థానాల సంఖ్య పెంచడానికి ప్రభుత్వం వెనకముందాడుతున్నది. కోర్టు కెక్కిన వివాదాలు అంత త్వరగా పరిష్కారం కావు కూడా.

అసలు కొన్ని కొన్ని వివాదాలను న్యాయస్థానాలకు ఎక్కనీయకుండా పల్లెలలోనే, పిల్ల న్యాయస్థానాలు పరిష్కరించవచ్చు. ఇటీవల మహారాష్ట్రలో ఖటావ్ గ్రామంలో అలాటి సంఘటన జరిగింది. గ్రామీణులే ఒక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసి పవార్ అనే అధ్యాపకుని విచారించి శిక్షించారు.

ఆయన గ్రామ పాఠశాలలో అధ్యాపకుడు. అతడు తన పాఠశాలలో చదువుతున్న ఒక అమ్మాయిని, ఆమె పెద్దల అనుమతిలేకుండా, మరొక అధ్యాపకునికిచ్చి పెళ్ళిచేశాడుట. అది న్యాయస్థానానికి ఎక్కింది. ఊరిపెద్దలే సమావేశమై అతని తప్పును విచారించి శిక్ష వేశారు. అతన్ని ఊరిమధ్య నిలబెట్టి, గ్రామీణులందరిచేత, తలకొక దెబ్బ చొప్పున వేయించారు. అంటే అతను చేసిన పనికి ఊరివారందరూ శిక్షించినట్లయింది. ఇలాటి చిరు న్యాయస్థానాలు ప్రతిఊరిలోనూ ఏర్పడడం మంచిదే.

## తండ్రిని చూడని తనయుడు

ముఖ్యమంత్రి అయిన నాటినుండి మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ సంసార సుఖాలకు దూరమైనారుట. కొన్ని రోజులుగా ఆయన, తన తొమ్మిదేండ్ల కొడుకును కలుసుకోవడమే పడలేదు. రాత్రి తాను ఇంటికి చేరేసరికి అతను నిద్ర పోతూంటాడు. ఉదయం తను బయలుదేరేవేళకు నిద్ర లేవడు. చివరకు ఆ కుర్రవాడు విసుగు పుట్టి, ఒక రోజున ముఖ్యమంత్రిని కలుసుకోవలసిన వారిలో, సెక్రటరీతో చెప్పి తన పేరు చేర్చాడుట. అలాగైనా తండ్రిని చూడవచ్చు గదా! !

—వి. ఎస్. సుక్తాంకర్

కొడుకు హృదయం బావురు మంది. ఇది విన్న మాతృ హృదయం బద్దలైంది. అసలే బిక్కుబిక్కుమంటూ ఉన్న రజని వెక్కివెక్కి ఏడుస్తున్నది. అక్కయ్య ఏడ్పు విన్న వెన్నెలి కళ్ళు చెమ్మగిల్లాయి. సజల నయనాలతో శోకమూర్తిలా ఉన్న ఆ కుటుంబాన్ని చూసి అప్పుడే ఇంట్లోకి వస్తున్న రామయ్యగారు పరిస్థితులను అవగాహన చేసుకున్నారు.

"రజనీ! ఎందుకమ్మా ఏడుపు?" పెళ్ళికు మతిలేక పోతే నీకు లేదా ఏమిటి? — ఈ సంబంధం కాకపోతే మరో సంబంధం ! — నీకు పెళ్ళిచేసే పూచీ నాది!" అని అనునయంగా రజని వీపు నిమిరి ధైర్యం చెప్పి "అమ్మా వసుంధరా! నువ్వా చిన్నపిల్లవేనా? కుంటి వాళ్ళకు గుడ్డివాళ్ళకు, చెవిటివాళ్ళకు మూగవాళ్ళకు పెళ్ళిళ్ళు అవుతూంటే నీ పిల్లకు కాకపోవడమేమిటి? చదువుంది. . . గుణముంది. . . చక్కగా ఇంటిపనులు చేసుకోగల నేర్పు ఉంది. ఇన్ని సుగుణాలున్న పిల్లకు, నల్లగా ఉన్నంత మాత్రాన పెళ్ళి అవక పోతుందా నీ వెర్రిగాని" — అని కుంగిపోతున్న మాతృహృదయానికి ధైర్యం చెప్పాడు.

"బాబాయిగారూ! దాన్నో ఇంటిదాన్ని చేసే అదృష్టం నాకుందంటారా?" బరువుగా అడిగింది.

"ఏమిటమ్మా మరీ ఇదవుతావు. వివాహయోగాలు దైవ నియోగాలు. రజని పుట్టకముందే దాని మొగుడు ఎక్కడో పుట్టే ఉంటాడు. ఎక్కడున్నాడో ఎలా ఉంటాడో తెలియక మనం తికమక పడుతున్నాం! ఆ వేళ వస్తే వాడే వెతుక్కుంటూ వస్తాడు." మరి కాస్త ధైర్యం చెప్పాడు.

"ఈ వరాన్వేషణకు వృథా చేసిన కాలం భగవదన్వేషణచేస్తే ఆయనైనా కనబడే వాడేమో!" చంద్రం లిమాలాడు.

"వెళ్ళేరా. మా చెడ్డ శ్రమపడ్డ వాడికైనా చెల్లదు. ఒక్క సంబంధం చూశావురా నువ్వు?" — విసుక్కుంది వసుంధర.

"నే నెక్కడ చూడనమ్మా!"

"బరువూ బాధ్యతా ఉంటే ఎక్కడయినా చూసే వాడివి. మా ఫాక్టరీలో వెయ్యి మంది పనిచేస్తున్నారు. ఒక్క సంబంధం చూడలేవట్రా?"

ఫాక్టరీ అనగానే జ్యోత్స్నకు ఏమనుకున్నా ఏదో జ్ఞాపకం వచ్చినట్లుంది. "అన్నయ్యా! మరేం, నీకోసం దిగంబరం గా రొచ్చారు." అంది.

"దిగంబరంగారా?" అని ఆశ్చర్యపోయాడు చంద్రం.

"ఆయన్ని రమ్మన్నావటగా. ఫాక్టరీకి వెళ్ళారు" —

"ఓహో! చిదంబరంగారా!" అన్నాడు గుర్తువచ్చి చంద్రం.

"ఆ! ఆయనే! ఓ అరగంటలో వస్తానని మా అన్నయ్యతో చెప్పు అన్నారు" — అంది జ్యోత్స్న.

"ఆయనెవరురా?" అన్నాడు సూర్యం.

"మొన్ననే కొత్తగా వచ్చిన కాషియర్. చాలా మంచివాడు. మనవాడే" ఇంతలో ఏదో ఆలోచనవచ్చి "అమ్మా! మన రజని పెళ్ళి అయిపోయినట్టే!" అని చిటిక వేశాడు.

ఈ మాట వినగానే అందరూ ఆశ్చర్యార్థకాల్లాగ ప్రశ్నార్థకాల్లాగ ముఖాలు పెట్టారు.

"అతనితో మన రజనిని గురించి చెప్పావా? — చూడడానికి రమ్మన్నావా?"

"లేదమ్మా! అప్పుడా ఆలోచన రాలేదు."

"మన రజనిని అతనుమాత్రం ఒప్పుకుంటాడని నమ్మకమేమిటి?" సందేహించాడు సూర్యం.

"అతను తప్పకుండా ఒప్పుకుంటాడు. అతని తరహాయే వేరు. అందరూ చీదరించిన వారిని అతను ఆదరిస్తాడు. అందరూ అసహ్యించుకున్నవి అతడు శ్లాఘిస్తాడు, ప్రేమిస్తాడు."

"ఏమైనా మామూలుగా మనని చూడడానికి ఇంటికి వచ్చిన వాడితో పెళ్ళి మాటలాడితే ఏం బావుంటుంది? అత నేమనుకుంటాడు?" అదేమంత మంచి పద్ధతి కాదన్నట్లు సంశయించాడు సూర్యం.

"అబ్బాయ్! నేనో మాట చెబుతాను వింటారా?" అన్నారు రామయ్యగారు.

అందరూ ఆయన వైపు తిరిగారు "ఏమిటి?" అన్నట్లు.

"చంద్రం! — మామూలుగానే ఆయన్ని నువ్వు అందరికీ పరిచయం చెయ్యి. సమయానుకూలంగా, సందర్భానుసారంగా రజనిని గురించి దాని సంబంధాలను గురించి, మనం ఎదుర్కొంటున్న చిక్కులు, ఉన్నవి

ఉన్నట్టుగా దాచకుండా చెప్పేద్దాం! అతని ధోరణినిబట్టి, పిల్ల నచ్చినట్లు కనబడగానే, పిల్లనివ్వాలన్న మన అభిప్రాయాన్ని చెబుదాం!" — అని ఎలా ఉందన్నట్లు అందరి వైపు చూశారు.

అందరూ ఈ ఆలోచన బావుందన్నారు. ఆరిపోయిన ఆశాజ్యోతి మళ్లీ మెల్లి మెల్లిగా మిణుకు మిణుకుమంటూ వెలగ నారంభించింది. వారి ముఖాలలో.

"అతనికి జీతం ఎంతిస్తారురా?" — అల్లుణ్ణి గురించి ఆత్రం బయలుదేరింది వసుంధరలో.

"మూడువందల యాభై."

"అంత జీతమే."

"అతను బి.ఏ. చదివాడమ్మా. చాలా తెలివయిన వాడు."

"మన అమ్మాయి ఎస్.ఎస్.ఎల్.సి. — ఇద్దరికీ సరిపోతుంది. చదువుకున్న వాడు చదువుకున్నపిల్లే కావాలంటాడు" — అని రామయ్యగారు సంతోషంతో రజని ముఖం చూశారు.

రజని సిగ్గుపడింది. ఆమెలో కొద్దిగా ఉత్సాహం ప్రవేశించింది.

వసుంధర వెంకటేశ్వరస్వామి పటానికి నమస్కరించి "ఆ ఏడుకొండల వాని ధర్మమా అని ఈ సంబంధమైనా అయితే —" అంది.

"తప్పకుండా అవుతుందమ్మా! — నాకా నమ్మకం ఉంది. అతనెంత మంచివాడో మున్నే [illegible]!" అని చంద్రం అంటూ ఉండగానే [illegible] రానే వచ్చాడు.

చిదంబరం మరీ అంత అందగాడు కాకపోయినా చురుకుదనం, ఆకర్షణ, అతని ముఖంలో స్పష్టంగా గోచరిస్తాయి.

కుటుంబ సభ్యులందరూ ఒక దగ్గరే సమావేశమై ఉండటం చూసి "చంద్రం! మీరేదో పనిలో ఉన్నట్టున్నారు. నే వెళ్లిరానా?" అన్నాడు చిదంబరం.

"అబ్బే! లేదండీ. మీకోసమే ఎదురుచూస్తున్నాం" అని చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకువచ్చాడు.

"ఈయన రామయ్యగారు. మా కుటుంబం అంటే ప్రాణం పెడతారు. చుట్టరికానికి దూరమైనా అభిమానానికి దగ్గిర. నాన్నగారు పోయినప్పటినుండి ఈయనే మాకు పెద్దదిక్కు" పరిచయంచేశాడు.

"చాలా సంతోషం! నమస్కారమండీ! !" — అని రామయ్యగారికి నమస్కారంచేసి "చంద్రం! చుట్టరికమే ఉండనక్కర్లేదు. ఇనుమును అయస్కాంతం లాగినట్టు మంచి హృదయాలెప్పుడూ మంచి హృదయాలను ఆకర్షిస్తూనే ఉంటాయి. ఆయన మంచివారు కాబట్టే మీలోని మంచితనం ఆయనను ఆకర్షించింది" అన్నాడు.

"చక్కగా చెప్పావు బాబూ" — అన్నారు రామయ్యగారు,


"ఆమె మా అమ్మగారు! అమ్మా! నాన్నా, అన్నీ ఆమే మాకు" చంద్రం తల్లిని పరిచయం చేశాడు.

"నమస్కారమమ్మా!" చిదంబరం నమస్కరించాడు.

ఆనందంతో స్వీకరించింది వసుంధరాదేవి.

"ఈయన మా అన్నయ్య సూర్యం" —

చిదంబరం నమస్కారానికి సూర్య ప్రతినమస్కారం చేశాడు.




"తను చదువుమానుకొని వ్యవసాయంచేస్తూ నన్ను మా చెల్లెని చదివించాడు" చంద్రం అన్నని గురించి పరిచయం చేశాడు.

"ఏదో చదువులేని రైతుని!" అన్నాడు సూర్యం.

"మీరు అన్నప్రదాతలు దేశమందరికీ! రైతునని గర్వపడాలి కాని, కించపడవలసిన పనిలేదు!', చిదంబరం ప్రస్తుతించాడు.

"ఆమె మా పెద్ద చెల్లి రజని! ఎస్.ఎస్.ఎల్.సి. పాసయింది. దూరంగా తలవంచుకు నిలబడ్డ రజనిని చూపించాడు.

"సంతోషం!" అన్నాడు చిదంబరం.

తలవంచుకునే ఆయనకు నమస్కారం చేసింది రజని!

చంద్రం జ్యోత్స్నని పరిచయంచేయకుండానే, చిదంబరం "ఈ పెంకిపిల్ల మీ చిన్న చెల్లెలు జోత్స్న' అన్నాడు. అందరూ ఆనందంతో నవ్వుకున్నారు.

చంద్రం చిదంబరాన్ని కూర్చోమని కుర్చీ చూపించాడు. అతనికి ఓ ప్రక్క రామయ్యగారు, మరో ప్రక్క చంద్రం, కూర్చున్నారు. వసుంధర కొస్త దూరంగా నిలబడి చిదంబరాన్ని తనివితీరా చూస్తున్నది.

"సూర్యం, చంద్రం, లాంటి కొడుకులను, రజని, జోత్స్నలాంటి కూతుళ్లను కన్న మీరెంతో అదృష్టవంతులు. మీలాంటి మాతృమూర్తిని పొందిన వీళ్ళెంతో భాగ్యవంతులు" అని వసుంధరాదేవిని ప్రస్తుతించాడు.

"ఎంతయినా తండ్రి ఉన్న సాటి వస్తుందా నాయనా?" అంది.

"ఎంతటి తండ్రి అయినా తల్లిసాటి రాదు. తల్లి ప్రేమను మించినది ప్రపంచంలో లేదు. అమ్మ ప్రేమలోని హాయి గుడ్డివాడు కనగలడు. చెవిటివాడు వినగలడు, మూగవాడు అనగలడు. ఈ విశాల విశ్వంలో నిజమైన నిర్భాగ్యుడు తల్లిలేని వాడేనమ్మా!" వక్కాణించాడు చిదంబరం.

అందరు అతని మాటలను ఆసక్తితో వింటున్నారు.

వాళ్ల ముఖాలలో వెలిగిన ఆశాజ్యోతి అంతకంతకు ఖణిగా వెలుగుతున్నది.

"సహృదయం, సంస్కారం, కలవాడివి కాబట్టి అలా భావించి యోచించగలుగుతున్నావు. నా అరవయ్యేళ్ల జీవితంలోను, నీలాంటి వివేకవంతుణ్ణి, మంచి వాణ్ణి చూడలేదు బాబూ!" అని అభినందించారు రామయ్యగారు.

ఇంతలో రజనీ, జ్యోత్స్నచేత అందరికీ కాఫీలు పంపించింది. కాఫీ తాగుతూ "చంద్రం! ఇందాక మీ జ్యోత్స్న ఎవరో పెళ్లివారు వస్తారంది... వచ్చి వెళ్లారా?" అడిగాడు చిదంబరం.

"లేదండీ."

"వస్తారా?"

"రారండీ."

"ఏం?"

"పిల్ల నల్లగా ఉంటుందని వాళ్లకు తెలిసిందట. అందుచేత చూడకుండానే మానుకున్నారు" అన్నార.

రామయ్యగారు. అతనేమంటాడోనని అందరు ఎదురు చూస్తున్నారు.

"రంగు నల్లనైతేనేం అంతరంగం తెల్లనవ్వాలి కాని . . . శ్రీరాముడు నల్లని వాడు కాదా? శ్రీకృష్ణుడు నల్లని వాడు కాదా? నల్లగా ఉన్నంతమాత్రంలో హీనత ఏముంది? — కాకే కాదు కోకిల కూడా నల్లగానే ఉంటుంది" అన్నాడు.

ఈ మాటలు వినగానే అందరి ముఖాల్లోనూ ఆనందం వెల్లివిరిసింది. రజని హృదయంలో అమృతం చిలికినట్లయింది. నల్లని రూపాన్ని గురించి ఇంత కమ్మని మాటలు తానెప్పుడూ వినలేదు, ఊహించలేదు! "కాకేదో కోకిల ఏదో తెలుసుకోగల జ్ఞానం వాళ్లకుంటేగా? సుమారు ఒక పాతిక సంబంధాలు చూశాం. ప్రతివాడూ పిల్ల నల్లగా ఉందనేవాడే" — రామయ్యగారు పథకం అమలు జరుపుతున్నారు. "నల్లగా ఉన్న వాడికి తెల్లని పిల్లేకావాలి, తెల్లగా ఉన్నవాడికీ తెల్లని పిల్లే కావాలి" — సూర్యం శ్రుతి కలిపాడు.

"నల్లగా ఉంటే ఏం బాబూ మా రజనికి కన్ను

లేటా, కాలు పొట్టా? తీర్చిదిద్దినట్లుంటుంది. ఇలారా రజనీ!" పిలిచింది వసుంధర. సిగ్గుతో తల వంచుకొని రజని కదల్లేదు.

"చదువుకున్నదయినా దానికి సిగ్గు బాబూ! — " సమర్థించింది మాతృమూర్తి.

"స్త్రీలకు సిగ్గే సింగారం! స్త్రీ పురుషులను వేరు చేసేది సిగ్గేనమ్మా" చిదంబరం ఉవాచ.

"చదువుకున్నానన్న గర్వం లేదు. చక్కగా ఇంటి పనులన్నీ చేసుకోగల ఓర్పు, నేర్పు ఉన్నాయి. ఇన్ని మంచి గుణాలున్నా ప్రతివాడూ అమ్మాయి అందంగా లేదనేవాడే" అని రామయ్యగారు చిదంబరం వేపు చూశారు.

"అసలు అందం అంటే ఏమిటి? 'ఏది ఉపయోగకరమైనదో అదే అందమైనది' అన్నాడు సోక్రటీసు" చిదంబరం చెబుతూ ఉండగా . . .

"అందుకే మనవాళ్లు సంసారికి చక్కదనమెందుకు అన్నారు" రామయ్యగారు. అన్నారు

అవునవును! మనిషికి మానసిక సౌందర్యం ఉండాలి. సౌందర్యం రెండు రకాలు, బాహ్య సౌందర్యం, అంతర్య సౌందర్యం. బాహ్య సౌందర్యం క్షణికమయినది. ఇవాళ ఆ అమ్మాయిగారి ముఖం పద్మం తెల్లగా, నున్నగా, మెత్తగా, నిగనిగలాడుతూ ఉండవచ్చు. రేపు ఏ మశూచికమో వచ్చి ఆ ముఖమే మచ్చలతో గంట్లతో అసహ్యంగా తయారు కావచ్చు. కాని అంతర్య సౌందర్యం చెక్కుచెదరనిది, మొక్కవోనిది, శాశ్వతమైనది. అటు వంటి శాశ్వతమైన సౌందర్యాన్ని వదిలి, క్షణికమైన బాహ్య సౌందర్యంలేదని నిరాకరించిన వారు నిర్భాగ్యులు. 'గుణాన్ని గురించి మనం జాలి పడాలి'' ఆవేశంగా అన్నాడు చిదంబరం.

ఈ మాటలు విన్నాక అందరిముఖాల్లోను ఆశా జ్యోతి అఖండంగా వెలిగిపోతున్నది. రజని తాను నిజంగా పెళ్లి పీటల మీద కూర్చున్నంత మురిసిపోతూంది. 'లోకం ఎంచిన నల్లపిల్ల అని, కాకి అని, తనకి పెళ్ళికాదని నోటికి వచ్చినట్లు హేళనచేసింది. ఇప్పుడు అందగాడు విద్యాధికుడు, సంస్కారి, అయిన తన భర్తను చూసి సిగ్గుపడాలి ఈ లోకం! గుడ్డిలోకం!' అనుకుని తనలో తానే ఉప్పొంగిపోతున్నది.

'ఇంకా ఆలస్యమెందుకు అసలు సంగతి అడగమన్నట్లు' సూర్యం, చంద్రం, లక్ష్మికి సంతోషంతో సంజ్ఞలు చేస్తున్నారు. వసుంధర రామయ్యగారివేపు చూసింది. రామయ్యగారు 'చెప్పే అడుగు' అన్నట్లు సంజ్ఞ చేశారు.

"బాబూ! ఒక్కమాటడుగుతాను చెబుతావా?" అంది.

"అడుగమ్మా!" అన్నాడు చిదంబరం.

"మా రజని ఎవరికైనా నచ్చుతుందంటావా బాబూ?" అడిగింది.

ఆమెతోబాటు అందరూ అతన్ని లక్ష కళ్లతో చూస్తూ, కోటి చెవులతో ఎదురుచూస్తున్నారు అతను చెప్పబోయే సమాధానంకోసం.

"మీ రజనికేమమ్మా తలలో తెలివి ఉన్న వాడెవడైనా కళ్లకద్దుకొని మరీ చేసుకుంటాడు. అంతేకాదు, అలా చేసుకున్న వాడి సంసారం స్వర్గ మవుతుంది" నిక్కచ్చిగా చెప్పాడు.

ఆ మాటలు విన్న వారి ఆశలు, ఆనందం, అంబరాన్ని చుంబించాయి. రజనిలోని భయం హాయిగా పారిపోయింది. ధైర్యంగా తనకు కాబోయే దైవాన్ని కళ్లారా కరువుతీరా చూస్తూ మురిసిపోతున్నది. ఆనందంతో మెరిసిపోతున్నది.

రామయ్యగారు రజనివైపే చూస్తున్నారు. ఆమె అంత సంతోషంతో ఉత్సాహంగా కనబడటం తానెప్పుడూ చూడలేదు సరికదా ఊహించలేదు. ఆకస్మికంగా రజని రామయ్యగారి వేపు చూసింది. ఆ చూపులో 'మీరు చెప్పింది నిజం' వివాహ యోగాలు దైవ నియోగాలు! అంతేకాదు, మీరు చెప్పినట్టు నా దైవం నన్ను వెతుక్కుంటూ వచ్చాడు' అన్న భావం స్ఫురించింది.

'ఎంత అనుభవంమీద చెప్పానో ఆ మాటలు నీకేం తెలుసు?' అన్నట్టు చూసి చిన్నగా నవ్వుకున్నారు రామయ్యగారు.

తెలిసీ తెలియని జ్ఞానంతో అందరి ముఖాలూ తేరిపార చూస్తున్నది జ్యోత్స్న.

'అసలు విషయం అడిగేస్తాను!' అన్నట్టు వసుంధర అందరి ముఖాల్లోకి చూసింది.

'ఇంకా సందేహమెందుకు? అడగమన్నట్లు' అందరూ చూశారు ఆమె వైపు.

"మా రజనిని మీ చేతిలో పెట్టాలని మాకెంతో ఉబలాటంగా ఉంది బాబూ!" అని ప్రాధేయపడింది.

"అంతటి అదృష్టం నాకులేదమ్మా!" అన్నాడు దిగులుగా చిదంబరం.

ఎదురుచూడని ఆ సమాధానానికి ఆమె అదిరిపోయింది. మనసు చెదిరిపోయింది. బెదురుతూ "ఏం బాబూ?" అంది వసుంధర.

"నాకు పెళ్లయిపోయింది."

అది విన్న అందరి మతులూ గతులు తప్పాయి. హతాశులైపోయారు. అంతవరకు ఖణిగా వెలిగిన ఆశా జ్యోతి ఒక్కమారు ఆరిపోయింది. కారు చీకటిలా నిరాశా నిస్పృహలు కమ్ముకున్నాయి వారిలో.

"మరి సింగిల్ రూమ్ లోనే ఉంటున్నారేం?" సందేహం తీరక అడిగాడు చంద్రం.

"ఆమె గర్భవతి. పురుడూ, పుణ్యం తీరి వచ్చేసరికి అయిదారు నెలలు పడుతుంది. అందుకే సింగిల్ రూమ్‌లో ఉంటున్నాను" — అని నిర్లిప్తంగా, నిశ్చేష్టులై ఉన్న వారందరినీ చూసి "అలా ఉన్నారేం?" అన్నాడు.

"నిరుత్సాహంతో కుంగిపోయిన మేము, నిన్ను చూశాక, నీ మాటలు విన్నాక, ఆశలు ఆకాశానికి పెంచుకున్నాం! నీవు వివాహితుడవని తెలియగానే పాతాళానికి పడిపోయాం!" అన్నారు రామయ్యగారు బరువుగా.

"అయ్యో! అలాగా! . . . ఈ సంగతి తెలిస్తే ముందుగానే చెప్పేవాడిని" అని ఆ విషాదపరిస్థితులలో అక్కడ ఉండలేక సజల నేత్రాలతో వారి వద్ద మెల్లగా సెలవు తీసుకుని బరువెక్కిన గుండెలతో బయటకు నడిచాడు చిదంబరం. ★

## సముద్రం లోతు

**సముద్రం లోతు ఎక్కడ ఎంత ఉంటుంది అని** తెలుసుకోడానికి పూర్వకాలంలో పొడుగైన తాడుకి అడుగున రాయి కట్టి దానిని నీట్లో వదిలి కొలుస్తూండేవారు. శాస్త్ర పరిజ్ఞాన ప్రక్రియలు అంతగా పరిశోధించబడని కాలంలోని ఉపాయం అది. కాని, 1912 నుంచి ధ్వనితో సాగర గర్భం ఎంతటిదో తెలుసుకోడానికి ఉపయోగించటం ఆరంభమైంది. ధ్వని గాలిలో సెకండుకు సుమారు వెయ్యి అడుగుల దూరం ప్రయాణంచేస్తుందనీ అదే ధ్వని నీటిలో నాలుగున్నర రెట్ల వేగంతో పయనిస్తుందనీ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. అప్పటినుంచి ధ్వని సౌంజ్ఞల్ని సాగరంలోకి పంపితే అవి నేలమట్టాన్ని తాకి ప్రతిధ్వనిగా జలోపరితలానికి వినిపించేవి. ధ్వని సౌంజ్ఞ నీటిలో పంపించిన సమయం నుంచి ప్రతిధ్వని వచ్చిన సమయానికి ఉన్న వ్యవధినిబట్టి సాగరంలో నేల ఎంతదూరం ఉందో లెక్క కట్టవచ్చు కనుక సాగరం ఎక్కడ ఎంత లోతు ఉందో తేలికగా తెలుసుకోగలుగుతున్నాము.

—మధు


## డ్రాయింగు టీచర్స్ & చిత్రకళను అభ్యసించువారికి

ప్రఖ్యాత ఆంధ్ర చిత్రకారులు శ్రీ కంచర్ల బ్రహ్మయ్యగారిచే రచింపబడిన **"FREE HAND OUTLINE AND MODEL DRAWING".** ఈ పుస్తకము గవర్నమెంటు నిర్వహించు లోయర్ అండ్ హయ్యర్ గ్రేడు డ్రాయింగు పరీక్షలకు పోవు విద్యార్థులకు కల్పతరువు. చిత్రకళను అభ్యసించవలెనను ఆసక్తి గలవారు ఇంటిలోనే సులభ పద్ధతులతో ఉపాధ్యాయునితో నిమిత్తము లేకుండ మంచి చిత్రకళను అభ్యసించ వచ్చును. అంతేకాదు. ప్రతి హైస్కూలు లైబ్రరీయందును, చిత్రకళ అభిమానులదగ్గరయును విధిగా ఉండదగినది. ఇట్టి పుస్తకము భారతదేశములో వెలువడుట ఇదే మొదటిసారి. మంచి బైండింగుతో ఉన్నది. ఖరీదు రు. 12 —. వి. పి. చార్జి ఉచితము. వెంటనే వ్రాయండి.

**Mrs. K. BRAHMAIAH, Archaeological Colony, Vijayapuri South (P.O.), Nagarjuna Sagar Dam, GUNTUR (Dt.) A.P.**